19 ANNIVERSARY YEAR
నేటిధాత్రి
19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్

# నేటిధాత్రి®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Scan QR to hear and read this news in our Natidhatri

Friday 15-03-2024 Vol: 19 Issue: 294 Pages :8 Rs 6.00




# 'Car' will Win Majority Seats in Parliament Elections

## Karimnagar BRS candidate Boinapalli Vinod Kumar



He has special interaction with 'Neti Dhathri' Editor Katta Raghavendar Rao.



- Congress and BJP hopes remain vain
- People won't believe congress false words
- No winning chances for 'Bandi'. No foothold for BJP in Telangana
- Nothing has been done by 'Bandi' in five years of period.
- He had shown the works done by me as his achievements.
- Karimnagar 'Smart City' achievement is mine.
- Show what additional achievements made by 'Bandi'
- It is fruitless to elect who can't speak in Parliament.
- Don't believe those who play incite politics.
- BRS only can protect the interest of Telangana people
- No self respect in the people who won't rise 'Jai Telangana' slogan
- Who stand with folded hands at Delhi never speak on Telangana
- BRS has guts to fight
- I gained full experience in Telangana movement

# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను
వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

| శుక్రవారం | 15-03-2024 | సంపుటి : 19 | సంచిక : 295 | పేజీలు : 8 | రూ|| 6.00 |
|---|---|---|---|---|---|



ANNIVERSARY 19th YEAR

నేటిధాత్రి

**19 ఏళ్ల వసంతం**

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్





# పార్లమెంట్ ఎన్నికల్లో

# గులాబీ రెపరెపలే!





**కాంగ్రెస్, బీజేపి ఆశలు అడియాసలే అంటున్న తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావుతో చెప్పిన విషయాలు.. ఆయన మాటల్లోనే...**

- కాంగ్రెస్ అబద్ధాలు ఇక జనం నమ్మరు.
- మూడు నెలల్లోనే మోసం చేసిన వారికి ప్రజల్లో స్థానం లేదు.
- బండి గెలిచేది లేదు..కమలానికి తెలంగాణలో చోటు లేదు.
- ఐదేళ్లు బండి సంజయ్ నయా పైస పని చేయలేదు.
- నేను ఎంపీగా సాధించిన వాటిని తనవిగా చెప్పుకుంటున్నాడు.
- కరీంనగర్ స్మార్ట్ సిటీ తెచ్చింది నేను.
- బండి అదనంగా తెచ్చిందేమిటో చూపించమనండి.
- పార్లమెంటులో ఒక్కసారి కూడా మాట్లాడలేని వాళ్లను ఎన్నుకుంటే వృధా!
- ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు చేసేవారిని నమ్మొద్దు.
- తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది ఒక్క బిఆర్ఎస్ మాత్రమే.
- జై తెలంగాణ అనని వాళ్లలో ఆత్మగౌరవం ఎక్కడుంటుంది.
- ఢిల్లీ పెద్దలు దగ్గర నిలబడే వారి నోటి నుంచి మాటేమి వస్తుంది.
- కొట్లాడే తత్వం బీఆర్ఎస్ సొంతం.

5 లో

19th ANNIVERSARY YEAR

నేటిధాత్రి

**19 ఏళ్ల వసంతం**

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

## మహిళా దినోత్సవం.. పురస్కారాలను ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్, నేటిధాత్రి:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 19 మంది మహిళలకు తెలంగాణ ప్రభుత్వం పురస్కారాలను ప్రకటించింది. తానిపర్తి చికిత (ఆటలు), కుడుముల లోకేశ్వరి (ఆటలు), ముక్తేవి భారతి (సాహితి), దివనపల్లి వీణావాణి, ఎస్ జబీన్ (లిటరేచర్–ఉర్దు), బండ సరోజన (ఎడ్యుకేషన్–కరికులం), బిన కేశవరావు (హ్యాండి క్రాఫ్ట్), గుర్రాల సరోజ (సోషల్ సర్వీస్), జమీల నిషత్ (సోషల్ సర్వీస్), అరిపిన జయలక్ష్మి (స్పెషల్ కేటగిరి), దయ్యాల భాగ్య (డాన్స్–ఫిజికల్ ఛాలెంజ్), ప్రొఫెసర్ అరుణ భిక్షు (కూచిపుడి నృత్యం) అవార్డులకు ఎంపిక చేసింది. అలాగే, సునీల ప్రకాశ్ (పేరిణి నృత్యం), బండి రాములమ్మ (బోనాల కోలాటం), గొరిగె నీల (బోనాల కోలాటం), మట్టది సరవ్వ (డప్పు కళాకారిణి), సీహెచ్ పుష్ప (ఏకచక్రపురం రైతు), లుఖ్మా కమ్యూనిటీ (సఫా ఎన్‌జీవో), శక్తి టీమ్ (దక్షిణ మధ్య రైల్వే వుమెన్ ఆర్‌పీఎఫ్)కు అవార్డులను ఎంపిక చేసింది.

శుక్రవారం | 15-03-2024 | సంపుటి : 19 | సంచిక : 295 | పేజీలు : 8 | రూ॥ 6.00

# రాష్ట్ర బీజేపీకి మరో షాక్

- సీఎం రేవంత్‌తో జితేందర్ రెడ్డి భేటీ
- కాంగ్రెస్‌లో చేరేందుకు మాజీ ఎంపీ ఆసక్తి
- బీజేపీ టిక్కెట్ నిరాకరణతో పార్టీ మారేందుకు నిర్ణయం



**హైదరాబాద్, నేటిధాత్రి:**

రాష్ట్ర బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. ఎంపీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో జితేందర్ గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్‌లోకి రావడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఆశించిన జితేందర్ రెడ్డికి షాక్‌నిస్తూ ఆ టికెట్‌ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేటాయించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన జితేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి సీఎం నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డిని కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిలు ఆయను సీఎం నివాసానికి తీసుకెళ్లారు. మహబూబ్ నగర్ ఎంపీ సీటును బీజేపీ హైకమండ్.. డీకె అరుణకు కేటాయించడంతో జితేందర్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో రాజకీయ నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంప్ అవుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు.. కేసీఆర్ కు షాకిస్తూ ఇతర పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. మరోవైపు, బీజేపీ.. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీలు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పలువురు బలమైన బీఆర్ఎస్ అభ్యర్థులను పార్టీలో చేర్చుకుని ఎంపీ టికెట్లను కేటాయించింది.

ఈ క్రమంలో మాజీ ఎంపీ , సీనియర్ బీజేపీ నేత జితేందర్ రెడ్డికి టిక్కెట్ నిరాకరించారు. మహబూబ్ నగర్ టిక్కెట్‌ను జితేందర్ రెడ్డి ఆశించారు. అయితే ఆ స్థానాన్ని డీకే అరుణకు ఇచ్చారు. అసంతృప్తికి గురైన జితేందర్ రెడ్డితో కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపింది. ప్రస్తుతం మల్కాజిగిరి కోసం బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ వెదుకుతోంది. జితేందర్ రెడ్డికి అక్కడ అవకాశం కల్పిస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

2019 ఎన్నికల సందర్భంగా జితేందర్ రెడ్డికి కేసీఆర్ టిక్కెట్ నిరాకరించారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరారు. అప్పటికి డీకే అరుణక బీజేపీ టిక్కెట్ ఖరారు చేసింది. దీంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా డీకే అరుణ కోసం ప్రచారం చేశారు. స్వల్ప తేడాతో డీకే అరుణ పరాజయం పాలయ్యారు. అయితే ఆ తర్వాత ఎంపీ టిక్కెట్ కోసం ఇద్దరు నేతలు గట్టిగా ప్రయత్నించారు. ఒకరిని అసెంబ్లీకి పోటీ చేయించేందుకు హైకమాండ్ ప్రయత్నించింది. కానీ ఇద్దరూ పోటీ చేయలేదు. మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి జితేందర్ రెడ్డి కుమారుడికి చాన్సిచ్చారు. కానీ ఆయన ఘోరంగా ఓడిపోయారు. ఈ క్రమంలో ఎపీ టిక్కెట్ కోసం కూడా జితేందర్ రెడ్డి ప్రయత్నించారు.

కానీ డీకే అరుణ గత ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే పరాజయం పాలు కావడంతో ఆమెకే చాన్సివ్వాలని నిర్ణయించు కున్నారు. వరుసగా రెండోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటే రాజకీయ భవిష్యత్ గందరగోళంలో పడుతుందన్న ఉద్దేశంతో జితేందర్ రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. అయితే మహబూబ్ నగర్ స్థానం నుంచి ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి ఉన్నారు. ఆయన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా కూడా ఉన్నారు. ఆయనను కాదని జితేందర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మల్కాజిగిరి స్థానం ఆయనకు ఆఫర్ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. చర్చలు కొలిక్కి రావడంతోనే రేవంత్ రెడ్డితో జితేందర్ రెడ్డి భేటీ అయ్యారని తెలుస్తోంది. మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీకి బలమైన అభ్యర్థి లేరు. పలు పేర్లు పరిశీలనలో వచ్చినప్పటికీ అంత బలమైన నేతలుగా ప్రచారంలోకి రాలేదు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే , నాగర్ కర్నూలు నేత మర్రి జనార్ధన్ రెడ్డి మల్కాజిగిరి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపారు. అయితే.. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ప్రత్యామ్నాయంగా జితేందర్ రెడ్డిని ఒప్పించినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ తరపున శంభీపూర్ రాజు పోటీ చేయనున్నారు. జితేందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి అయితే.. మల్కాజిగిరిలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా పోరు సాగే అవకాశం ఉంది.



# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి

## నివాళి అర్పించిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నూరు మాజీ శాసనసభ్యులు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో ఉన్న పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. గత కొన్నాళ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఆయన బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వడ్డే కొత్తపల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, ఎండోక్రైనాలజిస్ట్‌గా అంతర్జాతీయ గుర్తింపు పొందిన డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు స్వస్థలం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని వడ్డేకొత్తపల్లి. 1974 లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆయన 1984లో డీఎం పట్టా అందుకున్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఉద్యోగం ప్రారంభించి, గాంధీ మెడికల్ కాలేజీలో ఎండోక్రైనాలజీ విభాగం అధిపతిగా 1999లో రిటైర్ అయ్యారు. ఆ తర్వాత పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో వివిధ హోదాల్లో కొనసాగి వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని 8 పరిశోధన పత్రాలను ప్రచురించారు. జాతీయ, అంతర్జాతీయ వైద్యుల సొసైటీల్లో సభ్యుడిగా ఉన్న ఆయనకు 2014లో ఎండోక్రైనాలజీ విభాగంలో లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు, 2016లో డయాబెటిక్ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి.

సుధాకర్‌రావు తండ్రి యతిరాజారావు ఉమ్మడి ఏపీలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. యతిరాజారావు మంత్రిగా కూడా పనిచేశారు. 1999 నుంచి 2003 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సుధాకర్ రావు అంచనాల కమిటీ సభ్యుడిగా, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్‌గా వ్యవహరించారు. గత ఆగస్టు 14న ఆయనను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా నాటి సీఎం కేసీఆర్ నియమించారు.

# సీఏఏను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు

- ఇది ఎవరికీ వ్యతిరేకం కాదన్న హోంమంత్రి
- విపక్షాల వాదనల్లో అర్థం లేదన్న అమిత్ షా
- 370 ఆర్టికల్ రద్దు సమయంలోనూ ఇలాగే చేశారి విమర్శలు



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుం టారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం–2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

## బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకుల పూజలు



**జోగులాంబ గద్వాల, నేటిధాత్రి:**

అలంపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామిఆలయాలను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. అర్చకులు వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వారిని శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# టమాట ధరలతో రైతుల విలవిల

## దిగుమతులతో తగ్గుతన్న ధరలు



**రంగారెడ్డి, నేటిధాత్రి:**

టమాటా ధరలు అమాంతం పడిపోవడంతో పంటపండించిన రైతులు నేలచూపులు చూస్తున్నారు. ఏటా వేసవి సీజన్‌లో ధరలు మండిపోగా ఇప్పుడు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. పంట దిగుబడులుపెరగడంతో ధరలు అమాంతంగా పడిపోయాయి. రిటైల్ ధరలు కిలోకి 10 నుంచి 20 మధ్యన అమ్మాల్సి వస్తోంది. నెల రోజుల క్రితం వరకు కిలో రూ.30 రూ.50 వరకు ధర పలికిన టమాట తమ దిగుబడి చేతికి పంట వచ్చే సరికి రూ. ధరలు పెద్దగా పలకడం లేదు. దీంతో పెట్టుబడి, కూలీ,రవాణా చార్జీలు కూడా గిట్టుబాటుకాని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సాగుచేసిన రైతులకు పడిపోయిన ధరలు అప్పులే మిగులుస్తున్నాయి. . రోజురోజుకు పడిపోతున్న ధరలను చూసి రైతన్నలు దిగాలు పడుతున్నారు. పండించిన పంట గిట్టుబాటు లేక పెట్టుబడి అప్పులు తీర్చేదెలా.. అన్న అయోమయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ నగర శివారు జిల్లాలో సంప్రదాయ పంటలతో పాటు కూరగాయల సాగుకు రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో ఉద్యానవన, కూరగాయల సాగు కలిపి వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రతి ఎకరానికి రూ. 40 నుంచి 50వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ఈ టమాటను స్థానిక అవసరాలకు ఆయా పట్టణాలతో పాటు హైదరాబాద్ నగరంలోని బోయిన్‌పల్లి ఇతర కూరగాయ హోల్‌సేల్ మార్కెట్‌కు తరలించి విక్రయిస్తుంటారు. రాష్ట్రంలో ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి టమాటా దిగుమతి పెరగడం రైతుల పాలిట శాపంగా మారింది. స్థానికంగా టమాట సాగు చేసినప్పుడు, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అయితే ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. స్థానికంగా పంటల సాగు తక్కువగా ఉన్నప్పుడు హోల్‌సేల్‌గా దాదాపు కిలో రూ.50 ధర పలికేది. అయితే ప్రస్తుతం స్థానికంగా రైతులు టమాట సాగు ఎక్కువ చేయగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి దిగుమతులు పెరుగుతున్నాయి. దీంతో ధరలపై ప్రభావం చూపి నేలచూపులు చూస్తున్నాయి. కూరగాయల సాగును ప్రోత్సహిస్తామని చెబుతున్న ప్రభుత్వం గతంలో సబ్సిడీ విత్తనాలు, ఇతర సదుపాయాలకు కోత పెట్టింది. కనీసం స్థానిక కూరగాయల రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతులపై ఆంక్షలు పెట్టి ఆదుకోవాలని కోరుతున్నారు.

# రాష్ట్రపతి ముర్ముకు చేరిన జమిలి వివరాలు

- 18,629 పేజీల నివేదిక అందచేసిన కోవింద్
- 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ
- రాష్ట్రపతిని కలిసి నేవదిక అందించిన రామ్‌నాథ్ కోవింద్



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

సమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్రంరౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం–ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు సేకరించింది.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
15-03-2024 శుక్రవారం

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏసిపి కృష్ణ




**ఓదెల(పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలోగల గ్రామాల వివరాలను మరియు కేసుల వివరాలను తెలుసుకొని,ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## విచారణ జరిపిన డిపివో రవీందర్



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజావాణిలో వచ్చిన పిర్యాదు మేరకు విచారణ జరిపిన జిల్లా పంచాయతీ అధికారి రవీందర్. ఈసందర్భంగా ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత వారి వాంగ్మూలాలను స్వీకరించి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉండాల్సిన డిమాండ్ రిజిస్టర్ యొక్క జిరాక్స్ లు పంచాయతీ కార్యదర్శికి తెలియకుండా, తన దృవీకరణ లేకుండా ఏవిధంగా ఇతరులకు చేరాయి అనే విషయంపై వాదనలు విన్న డిపివో రవీందర్ సమగ్ర విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపివో, గ్రామ ప్రత్యేక అధికారి బండ రాజశేఖర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ పాషా, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

●జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
ఈ నెల18 వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో 10వ తరగతి పరీక్షలు నిర్బహణపై ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలలో 11 మండలాలకు చెందిన 3,547 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. పరీక్షలు ఉదయం.9:30 నుండి మద్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్ధులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రానలకు అనుమతిస్తారని, చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు



చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధించిన అధికారులు ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. 20 పరీక్షా కేంద్రాలకు గాను 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని అలాగే 200 మంది ఇన్విజిలేటర్లు పరీక్షలలో విధులు నిర్వహించనున్నారని చెప్పారు. ముగ్గురు సెంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వర తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో కాకుండా క్లోజ్డ్ వాహనాలలో భద్రత నడుమ తరలించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు ,అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బందికి సైతం సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్ తీసుకెళ్లడానికి అనుమతి లేనందున నిశిత పరిశీలన తదుపరి మాత్రమే ఇన్విజిలేటర్ లను, విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోపలికి అనింతించాలని చెప్పారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ఫోన్లను అనుమతించడం వల్ల ఫోటో తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ముందస్తు ఏర్పాట్లు పరిశీలన తర్వాత ఇన్విజిలేటర్ ధ్రువీకరణ పత్రం అందజేయాలని తెలిపారు. బెంచీలు,ఫ్యాన్లు,లైట్లు అందుబాటులో ఉంచాలని ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని ఏదైనా సమస్య ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని చిన్న, పెద్ద సమస్య అయినా సంబంధిత గ్రూపులో పోస్ట్ చేయాలని ప్రతి పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదనపు బస్సులు ఏర్పాటుచేసి పరీక్షలు రాసే విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంచాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షల ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్షలు నిర్వహణలో ఇన్విజిలేటర్లు సీ.ఎస్ లయొక్క పాత్ర అత్యంత ముఖ్యమైనదని సి.ఎస్ లు మినిట్ టూ మినిట్స్ లాక్ బుక్కు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఎంఈఓ లు ఏ.ఎం.ఓ తదితరులు పాల్గొన్నారు.

## తీగలపల్లి గ్రామంలో జాతీయ సేవా వాలంటీర్ల సర్వే.




**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు నవాబుపేట మండలంలోని తీగలపల్లి ఇప్పుని బావి గ్రామాలలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం రోజు ఇంటింటికి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు అక్షరాస్యత మరుగుదొడ్ల సౌకర్యం ఇంకుడు గుంతలు పింఛన్ అంగన్వాడి సౌకర్యాలు మొదలైన వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు ఐ శ్రీవాణి, ఈ శ్రీనివాసులు, జి స్వాతి, హిమనీల, పంచాయతీ కార్యదర్శి నర్మదా, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని డిస్టిక్ ఎన్వెసీ ప్రెసిడెంట్ కోటా నాయక్ తదితరులు సందర్శించారు.

## చేవెళ్ల పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

●వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**శేరిలింగంపల్లి, నేటి ధాత్రి:**
నల్లగండ్ల అపర్ణ సైబర్ క్లబ్ హౌస్ లో ఏర్పాటు చేసిన గచ్చిబౌలి, లింగంపల్లి, భారతి నగర్ డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజల పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం శ్రీ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని,పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఎల్లప్పుడు తాను ఉంటానని,రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన నేపథ్యంలో శేరిలింగంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత తనదని,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ



ఎం.పి అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త సానికుడిలా పని చేవెళ్ల పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడిదమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింగ్ రావు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు జంజీర్,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు భారత్,గఫూర్,పులిపాటి శ్రీనివాస్,నర్సింహ గౌడ్,సురేష్ గౌడ్,సురేందర్,ముత్యం రెడ్డి,టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ గా శ్రీ.నల్ల సంజీవ రెడ్డి,వైస్ చైర్మన్ బి.కృష్ణ ముదురాజ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్,విజేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,యాదగిరి,మల్లికార్జున్,శివ గౌడ్,అమరెందర్ రెడ్డి,రాజేష్,విజయభాస్కర్ రెడ్డి,వెంకటేష్ నాయక్,యాదయ్య గౌడ్,వీరేంశం గౌడ్,ఖాన్,వెంకట్ రెడ్డి,జావిద,మల్లేష్,వెంకటేష్,రవి,మహిళలు సావిత్రి, వహీదా, రాజలక్ష్మి, రామా, శిరీష,కుమారి,వర్ష,రేణుక తదితరులు పాల్గొన్నారు

## 44వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్ష



**మంచిర్యాల, నేటిదాత్రి:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శాలివాహన పవర్ ప్లాంట్ మూసేసి గత 16 నెలలు గడుస్తున్న కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ చెల్లించకుండ యాజమాని మల్కా కొమురయ్య మొండిగా వ్యవహరిస్తు, కార్మికులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడంతో భారతీయ మజ్దూర్ సంఘం ఆధ్వర్యంలో కార్మికులు శాంతియుత రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరుగుతుంది అందులో భాగంగా నేటితో 44వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు, ఇప్పటికైనా యజమాన్యం స్పందించి కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలి,లేని పక్షంలో ఈ యొక్క ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను

## అంగన్వాడిలో ఇచ్చే పోషకాహారన్ని తల్లులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల, నేటిధాత్రి:**
పోషణ్ పక్వాడలో భాగంగా భీష్మ నగర్ అంగన్వాడి టీచర్ సుజాత ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ హాజరైనారు ముందుగా గ్రామ మహిళలందరూ తాసిల్దార్ కి ఘనంగా సన్మానించారు, తర్వాత పొషన్ పక్వాడా గూర్చి జయప్రద సూపర్వైజర్ ప్రతి రోజు చిరుధాన్యాలతో కూడిన భోజనం చేయాలని అప్పుడే పోషకాహార లోపం రక్తహీనతతగ్గించవచ్చుని వివరించారు, తహసిల్దార్ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి బావి పౌరులుగా ఎదుగటానికి అంగన్వాడీ కేంద్రాలు చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని, కేంద్రంలో ఇచ్చే పోషకాహార పదార్థాలన్నీ తల్లులు పిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కేంద్రంలో ఉన్న ఫ్రీ స్కూల్ మెటీరియల్ అంతా చూసి చాలా సంతోషం వ్యక్తం చేశారు, అంగన్వాడి టీచర్ గర్భవతిలుబాలింతలకు పిల్లల తల్లులకు కేంద్రంలో జరిగే కార్యక్రమాలన్నింటిపైన పరీక్ష నిర్వహించి ఆట పోటీల నిర్వహించి గెలుపొందిన తల్లులందరికీ చేతుల మీదుగా బహుమతులు ఇప్పించడం జరిగింది, ముగ్గురు పిల్లలకు అక్షరాభ్యాసము తాసిల్దారు చేతుల మీదుగా జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయప్రద సూపర్వైజర్ గ్రామ సెక్రెటరీ మానస, స్కూల్ టీచర్ మంజుల, ఆయ స్వప్న, ఆశ వర్కర్ జ్యోతి, అధిక సంఖ్యలో తల్లులు హాజరైనారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలం లోని ఖానాపూర్ గ్రామనికి చెందిన ఉల్కుందకార్ రాధ భాయి(35) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాఫా, బాంద్ర రమేష్, బ్యాగరి శేఖర్, రామలింగం, వెంకటయ్య, శంషు, శేఖర్, రమేష్, షబ్బీర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## జైపూర్ మండల కేంద్రంలో మహిళల దుస్థితి




**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక చొరవ చూపుతుంటాయి. గ్రామీణ, పట్టణాలలో స్వచ్ఛభారత్ అనే పేరిట పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతుంటాయి. ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని నిత్యం అవగాహన సదస్సులతో ప్రచారం చేస్తూ ఉంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా బహిరంగ ప్రదేశాల పారిశుద్ధ్య పరిశుభ్రతను మాత్రం ఈ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో కనీస మౌలిక సదుపాయాలైన మెరుగవుతాయని ప్రజలు ఆశించారు కానీ వారి ఆశలు అడియాశలు గానే మిగిలాయి. మంచిర్యాల, జిల్లా గా ఆవిర్భవించి సంవత్సరాలు గడిచే కొద్దీ వివిధ రంగాల్లో దినదిన అభివృద్ధి చెందుతుందని కిలోమీటర్ల కొద్దీ నూతన కాలనీల నిర్మాణం జరుగుతుందని అయినా కూడా కనీస మౌలిక సదుపాయాల కల్పనలో మాత్రం వెనుకబడిపోయిందని ప్రజలు వాపోతున్నారు. జిల్లావ్యాప్తంగా బహిరంగ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ప్రజలు పడే అగచాట్లు అంతా ఇంతా కాదు. జిల్లాలోని జైపూర్ సుమారు చుట్టుప్రక్కల 20 గ్రామ పంచాయతీలకు మండల కేంద్రంగా ఉంది. పలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, సింగరేణి పవర్ ప్లాంట్ సంస్థ, మొదలగు కార్యాలయాలన్ని అక్కడే ఉండటంతో వివిధ రకాల పనులతో ప్రతిరోజు కొన్ని వందల వేల మంది ప్రజలు నిత్యం జైపూర్ కి వస్తూ ఉంటారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు కూడా ఉండడంతో వందల మంది విద్యార్థులు రోజు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వారానికి రెండు రోజులు సంతతో జైపూర్ మండల కేంద్రం కళకళలాడుతూ ఉంటుంది. నిత్యం రద్దీగా ఉండే ఇలాంటి మండల కేంద్రంలో ఒక్క బహిరంగ మూత్రశాల గాని మరుగుదొడ్డి గాని లేకపోవడం చాలా శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. రోజులు మారుతున్న, ప్రభుత్వాలు మారుతున్న, అధికార యంత్రాంగం మారుతున్న, ఒక్కసారి దయ చూపమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న, ఈ పరిస్థితి మారటం లేదని జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చేసేదేమీ లేక ముళ్ళ పొదల వెనక ,పాడుబడ్డ పరిసరాల చాటున,చెట్టు పుట్ట మాటున మూత్ర విసర్జన చేయాల్సిన దుస్థితి దాపురించడం అనేది ప్రభుత్వం, అధికార యంత్రాంగం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ప్రజలు ఆక్రోశాన్ని తెలియజేస్తున్నారు. బహిరంగ ప్రదేశాలలో మూత్ర విసర్జన వలన పరిసరాలు కలుషితమవుతున్నాయని, దుర్వాసన వస్తుండడంతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వ్యాధుల బారిన పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వాలు అలసత్వాన్ని విడిచి, అధికార యంత్రాంగం కళ్ళు తెరిచి, మౌలిక సదుపాయాలపై అశ్రద్ధను మరిచి,ఈ నిర్మాణాలు కూడా వారి కర్తవ్యంలో భాగమేనని గుర్తించి సాధ్యమైనంత తొందరగా జైపూర్ మండల కేంద్రంలో అవసరమైన చోట్లలో బహిరంగ మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు, విద్యార్థులు, మహిళలు వేడుకుంటున్నారు.

## ముదిగుంట గ్రామంలో సిసి రోడ్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మంచిర్యాల జిల్లా, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామంలో బుధవారం రోజున ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం లో రోడ్లు సరిగా లేవని ఎమ్మెల్యే గారికి విన్నవించుకోవడంతో సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే గారు సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ఎన్నో రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విసుగు చెందిన ప్రజలు సమస్యను చెప్పగానే స్పందించి సీసీ రోడ్డులను మంజూరు చేసిన ఎమ్మెల్యే గారిని అభినందించారు. అలాగే మిగతా సమస్యలను కూడా త్వరలోనే తీరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్కు పెరుగుతున్న ఆదరణ

♦పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చూస్తాం.
♦స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా.



**రఘునాథపల్లి. (జనగామ) నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో గాను ఉపయోగపడుతున్నాయని. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని అన్ని వర్గాల చూపు కాంగ్రెస్ వైపు ఉందని స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సింగపురం ఇందిరా, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చంద్ర రెడ్డి అన్నారు. గురువారం రఘునాథ్ పల్లి మండలం కంచనపల్లి గ్రామంలో గ్రామ ఎంపీటీసీసభ్యురాలు బీఆర్ఎస్ నాయకురాలు కేమిడి రమ్య రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నేతలు ఇందిర నాయకత్వంలో పార్టీలోకి వచ్చారు. కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సుస్థిరత పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఇచ్చిన మాట నెరవేసే సత్తా కాంగ్రెస్కే ఉందన్నారు ఆర్ గ్యారెంటీలో ఇప్పటికే ఐదు అమలు చేయడం జరిగిందని త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని ఆమె వివరించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఆమెను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, సుభాష్ చంద్ర రెడ్డి,నీలం యువరాజు,విజయ్ మేరీ,వల్లాల పురుషోత్తం,సోమాజి,ఈశ్వరయ్య,వృధ్వ,రాజ్ కుమార్,కొమురవెల్లి,మండలంలోని వివిధ ఎంపీటీసీలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
15-03-2024 శుక్రవారం

## హెూటల్ రూమ్‌లో ఉజ్బెకిస్థాన్ మహిళ మృతి

**బెంగళూరు, నేటిధాత్రి:** టూరిస్ట్ వీసాపై భారత్‌కు వచ్చిన ఉజ్బెకిస్థాన్ మహిళ హెూటల్ రూమ్‌లో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ హెూటల్‌కు చేరుకుని పరిశీలించారు. ఉజ్బెకిస్థాన్ మహిళను హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 37 ఏళ్ల జరీనా నాలుగు రోజుల కిందట టూరిస్ట్ వీసాపై బెంగళూరు చేరుకుంది. శేషాద్రిపురం ప్రాంతంలోని జగదీష్ హెూటల్‌లో ఆమె బస చేసింది. కాగా, బుధవారం మధ్యాహ్నం 4.30 గంటలకు హెూటల్ సిబ్బంది జరీనా రూమ్ డోర్ తట్టారు. ఎలాంటి స్పందన రాకపోవడంతో మరో కీతో డోర్ తెరిచి చూశారు. బెడ్‌పై ఆమె మరణించి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఆ హెూటల్‌కు చేరుకున్నారు. జరీనాను ఊపిరాడకుండా చేసి హత్య చేసి ఉంటారని అనుమానించారు. ఆధారాల కోసం ఫోరెన్సిక్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. జరీనా బస చేసిన రూమ్‌ను నిశితంగా పరిశీలించారు. మరోవైపు బుధవారం జరీనా గదిలోకి ఎవరైనా వెళ్లారా అన్నది తెలుసుకునేందుకు హెూటల్‌లోని సీసీటీవీ ఫుటేజ్, రిజిస్టర్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. జరీనా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాకతీయ వైద్య కళాశాల విద్యార్థుల నిరసన

**హన్మకొండ, నేటిధాత్రి:**

కాకతీయ మెడికల్ కళాశాల పరిధి లో అధ్వానంగా మారిన రహదారులను సత్వరమే తక్షణమే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్, కె యం సి వైద్య విద్యార్థులు నిరాసన వ్యక్తం చేసారు. కే యం సి పరిధిలో ని రోడ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఈ విషయంగా అనేక సార్లు సంబధిత ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేక పోయిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు విద్యార్థులు గురువారం మెడికల్ కళాశాల ఆవరణ లో రోడ్ల దుస్థితి, హాస్టల్ వసతి లో లోపాలుపై మరియు స్టుడెంట్స్ కి సరిపడా బస్సులు లేవు అని నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కానీ యెడల పోస్టింగ్స్, విద్యా కార్యకలాపాలను బహిష్కరణ చేస్తాం అని తెలిపారు. కాకతీయ మెడికల్ కళాశాల పరిధి లోని రహదారులు, వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయాలని లేని పక్షంలో తమ ఆందోళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రకటించారు.







## కార్పొరేషన్ ఏర్పాటు తో కాంగ్రెస్ పార్టీ కి వైశ్యులు రుణపడి వుంటారు

●త్వరగా నిధులు కేటాయించి బీద వైశ్యులను ఆదుకోవాలి

●ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి వైశ్యుల పాలాభిషేకం

**కమలాపూర్, నేటిధాత్రి:** (హన్మకొండ)తెలంగాణ వైశ్య సమాజానికి గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల కమలాపూర్ పట్టణ, మండల ఆర్యవైశ్య ఆధ్వర్యంలో కమలాపూర్ బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల,పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు భూపతి రాజు, కోనిశెట్టి మునిందర్,గౌరవ అధ్యక్షులు నూక సంపత్ కుమార్,ప్రధాన కార్యదర్శులు సుద్దాల కార్తీక్ కార్తీక్, వెనిశెట్టి పున్నమ్ చందర్,కోశాధికారి వెనిషెట్టి శివకు మార్, నంగునూరి సాగర్ బాబు, నాయకులు వీర భద్రయ్య, సాంబమూర్తి, జగదీశ్వర్, కంభంపాటి ప్రసాద్, కాంతినాథ్, నాగేశ్వరరావు, రమేష్, రాజేందర్,రఘురాం, సతీష్,సాంబశివుడు,సంపత్,ఉపేందర్, శ్రీనివాస్,జయకృష్ణ,రమేష్ ,శ్యాంసుందర్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మునిందర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి అనుమతినివ్వడం ఆర్యవైశ్యులందరికీ గర్వకారణం అన్నారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చిన,కార్పొరేషన్ ఏర్పాటు



చేయడంలో విఫలం చెందింది. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధిం చడం కొరకు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైశ్యులు పలుమార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తూ గత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరిగింది.ఐనప్పటికీ ఏర్పాటుకు ఆమోదం లభించలేదు.రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందే ఆర్యవైశ్య మహాసభ పెద్దలకు ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తద్వారా ఆర్యవైశ్యులందరికీ లబ్ధి చేకూరుస్తామని కాంగ్రెస్ పెద్దలు హామీ ఇవ్వడమే కాకుండా మాట నిలబెట్టుకుంటూ,నేడు ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ప్రకటించడం జరిగింది.దీనికి అనుగుణంగా ప్రభుత్వం వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆర్యవైశ్యులను పట్టించుకున్న పాపాన పోలేదు,నూతనంగా ఏర్పాటు అవుతున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీద ఆర్యవైశ్యు లందరూ లబ్ధి పొంది ఆర్థిక పురోభివృద్ధి సాధించేందుకు ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ముందు కొనసాగాలి.ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రితో కార్పొరేషన్ అంశాన్ని చర్చించడమే కాకుండా దాన్ని మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించడం పలితంగా నిన్న జరిగిన కేబినెట్ లో మంత్రిమండలి కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం తీసుకోవడం తెలంగాణ వైశ్య జాతి చరిత్రలో మైలు రాయిగా మిగిలిపోతుంది.ఏర్పాటు కు ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి,రాష్ట్ర ముఖ్యమంత్రికి,జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ లకు తెలంగాణ వైశ్య జాతి ఋణపడి వుంటుందన్నారు.

## నూతన ఎస్సైగా ప్రమోద్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రమోద్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరిస్తూ శాంతి భద్రతలు కృషి చేస్తానని అలాగే మండల ప్రజలందరూ సహకరించాలని కోరారు. అంతే కాకుండా అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తరలించిన వారిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు బదిలీపై వచ్చిన ఎస్ఐకి పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ దేవేందర్



కేయూసి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు

## సి.ఆర్.పి.ఎఫ్ పోలీసు బలగాల కవాతు

**నేటిధాత్రి, వరంగల్:** వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో, సి.ఆర్.పి.ఎఫ్ పోలీసు బలగాల కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల్లో ధైర్యం, స్థైర్యం, మేము ఉన్నాం అనే భరోసా ప్రజలకు కల్పించేందుకు మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెపిఎన్ రోడ్డు, ఎస్వియన్ రోడ్డు, పోచంమైదాన్ జంక్షన్, ఎంజీఎం సర్కిల్ మీదుగా మట్వాడ పోలీస్ స్టేషన్ వరకు సిఆర్పీఎఫ్ పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మట్వాడ సీఐ తుమ్మ గోపి,



ఎస్ఐ లు, సిఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## ఉచిత జాబ్ మేళా ను వినియోగించుకోవాలి

**పరకాల నేటిధాత్రి:** వరంగల్ పోలీస్ మరియు టీఎంఐ ఫౌండేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఉచిత జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రవిరాజు తెలిపారు. 3000లకు పైగా ఉద్యోగాలు 15కు పైగా సంస్థలు నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్,రైజ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్,ఐ ప్రాసెస్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,అపోలో ఫార్మసీ,రిలయన్స్ జియో లాంటి మరిన్ని సంస్థలు ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తున్నాయని 10వ తరగతి నుండి పీజీ పూర్తయినా వారు ఈ జాబ్ మేళాను పరకాల పట్టణ మరియు మండల నిరుద్యోగులు విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సిఐ రవిరాజు అన్నారు.పాల్గొనే ముందుగా యువత %ఎౕ.శ్రీఎ/యిఎటశీటీఎ% సైట్ లో నమోదు చేసుకోవాలని అన్నారు.




## రెండో వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల రెండో వార్డు జ్యోతి నగర్ లోని చర్చి లైన్ లో రెండు లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో సీసీ రోడ్డు పనులను చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం పనులు ప్రారంభించారు. సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పుర చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి,కమిషనర్ మురళీకృష్ణ హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పిసిసి జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్,మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, పుల్లూరి కళ్యాణ్,కౌన్సిలర్లు పనాస రాజు లు పాల్గొన్నారు. ప్రారంభించారు.అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్డు పనులు ప్రారంభించామని, రానున్న రోజులలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతాయని చైర్ పర్సన్ జంగం కళ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బింగి శివ కిరణ్, ఎర్రబెల్లి రాజేష్, పలిగిరి కనకరాజు,మేకల రమేష్ యాదవ్, ఆకుల రాజన్న,గంగారాపుసత్యపాల్, ఆర్నె సతీష్, జంగంపల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్



**గొల్లపల్లి నేటిధాత్రి:** గొల్లపల్లి మండలం ఇబ్రాజ్ పల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విషయం తెలుపగా వెంటనే స్పందించి బోర్ మిషన్ పంపించి నీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, ఓర్పుల లచ్చన్న, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు సాన రవీందర్, సంకట చంద్రశేఖర్, ఓర్పుల రవి, సిద్దుల భూమయ్య, శ్రీరాముల మల్లయ్య, అందే సత్యనారాయణ, జాలిగాం నరేష్, సోనా పెల్లి మహేష్, గ్రామ పెద్దలు సంకటి రాజేశం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు.

### పరీక్షా సామగ్రి పంపిణీ చేసిన మట్టెవాడ పోలీసులు




**నేటిధాత్రి, వరంగల్ తూర్పు** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, వరంగల్ తూర్పు పరిధిలోని మట్టేవాడ పోలీసుల ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళితే వరంగల్ ఎస్వియన్ రోడ్డులో గల మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 100మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్సిల్లు, పెన్నులు, స్కేల్ లు వరంగల్ ఏసిపి చేతుల మీదుగా విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మట్వాడ సీఐ తుమ్మ గోపి, ఎస్ఐ లు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఖేలో ఇండియా క్రీడాకారులు

**హన్మకొండ, నేటిధాత్రి:** త్వరలో జరగబోయే కేలో ఇండియా జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో హనుమకొండ కు చెందిన సాయి ప్రణీత ఎంపిక అయినందుకు హనుమకొండ జిల్లా డివైఎస్ఓ జి.అశోక్ సాయి ప్రణీత కు అభినందనలు తెలిపారు.ఇటీవల 21 నుండి 23 సౌత్ లాలాగూడ హైదరాబాదు స్టేడియంలో సబ్ జూనియర్ బాక్సింగ్ స్టేట్ మీట్ లా గోల్డ్ మెడల్ సాధించిన కందుకూరి సాయి ప్రణీత సిల్వర్ మెడల్ కొడకండ్ల హర్ష మెడల్స్ సాధించారని హనుమకొండ ఖేల్ ఇండియా బాక్సింగ్ కోచ్ దేవరకొండ ప్రభుదాన్ తెలిపారు.ఈనెల 18 నుండి 26 వరకు ఉత్తరప్రదేశ్ లోని నోయిడా లో జరిగే



జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు సెలెక్ట్ అయిన సాయి ప్రణీత ను హన్మకొండ డివైఎస్ఓ జి.అశోక్ అభినందించారు. జాతీయస్థాయిలో మెడల్ సాధించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.

## మెగాజాబ్ మేళాను సద్వినియోగం చేసుకొండి

●వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**నేటిధాత్రి, వరంగల్** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం పర్చుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో టి.యం.ఐ ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తు న్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ నెల 16వ తారీఖు శనివారం రోజున స్థానిక హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఉదయం పది గంటల నుండి నిర్వహింబడే ఈ మెగా జాబ్ మేళాలో సూమారు 3వేలకు పైగా వివిధ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ నియామకాలను చేపట్టడం జరగుతుందని. ఈ జాబ్ మేళాలో పాల్గొను యువత కనీసం పదవ తరగతి



పాసై వుండాలి అని తెలిపారు. ఇందులో పాల్గోనే యువత ముందుగా %ఎౕ.శ్రీఎ/యిఎటశీటీఎ% సైట్ ద్వారా తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాల్సి వుంటుందని, వరంగల్ కమిషనరేట్ పోలీసులు అందిస్తున్న ఈ సదావకాశాన్ని సద్వినియోగించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు తెలిపారు.

## పరకాల మండలంలో బంగారం,నగదు చోరీ

➤తులంనర బంగారం చోరిచేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**పరకాల, నేటిధాత్రి:** హన్మకొండ జిల్లా పరకాల మండలంలోని నాగారం గ్రామంలో కంకణాల శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో గురువారం రోజున ఉదయం ఎనిమిది గంటల సమయంలో శ్రీనివాస్ రెడ్డి అవసరనిమిత్తం వ్యవసాయ బావి బావి దగ్గరకు వెల్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాను పగలకొట్టిన బీరువాలోని తులం నర బంగారం మరియు 10000 రూపాయల నగదు దొంగలించారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గత పదిహేను రోజుల కిందట దొంగతనం కూడా ఆ కాలనిలో దొంగతనం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు.సిసి కెమెరాలు ఉన్నప్పటికీ చాకచక్యం ప్రదర్శించి వాటికంట పడకుండా తప్పించుకున్నారంటే



గ్రామవాసులే ఇ దొంగతనానికి పాల్పదుతున్నారని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# రెండు దశాబ్దాలుగా ప్రారంభానికి నోచుకోక శిథిలావస్థలోకి చేరిన బస్టాండ్

▶▶ నిర్మాణ పనులు పూర్తిచేసుకుని 24 సంవత్సరాలు

**మంచిర్యాల జిల్లా, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసుకొని 24 సంవత్సరాలు గడిచిన ప్రారంభానికి నోచుకోలేదు . రెండు దశాబ్దాల క్రితం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అప్పటి ఎమ్మెల్యే బోడ జనార్దన్ చొరవతో జైపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం పనులు పూర్తి చేసినారు. బస్టాండ్ కాంట్రాక్ట్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు పూర్తిచేసిన కూడా ప్రారంభోత్సవానికి నోచుకోని కారణాలు ఏమిటనేవి ఇప్పటికీ ఎవరికి తెలియని రహస్యం.అప్పుడున్న పరిస్థితుల్లో బస్టాండ్ మండల కేంద్రానికి దూరంగా ఒంటరిగా ఉండడమే ప్రధాన కారణమని కొందరూ ఊహాగానం వ్యక్తం చేశారు. కాలం గడుస్తున్నా కొద్దీ మండల తహసిల్దార్ కార్యాలయం, పెరిగిన జనావాసాలు, నూతనంగా నిర్మించుకున్న ఇల్లు ,వ్యాపారాల కోసం ఏర్పరచుకున్న దుకాణాలు,హెూటల్లు, మరియు వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్యాలయాలు, తపాలా కార్యాలయం,బాలికల ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాల,పలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలతో ఇప్పుడున్న





పరిస్థితులలో బస్టాండ్ పరిసర ప్రాంత అంతయు అభివృద్ధి చెందినది.జైపూర్ మండల కేంద్రానికి సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఒక అలంకరణగా నిలిచిన ప్రస్తుత పరిస్థితిలో బస్టాండ్ పునర్నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు. రహదారుల వెడల్పులో భాగంగా రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను కొట్టి వేయడంతో ప్రజలు కాసేపు నిలబడి సేద తీరడానికి కూడా నిలువ నీడ లేకుండా పోయిందని, వస్తున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలను ఎండ తాపం నుండి కాపాడే విధంగా వీలైనంత తొందరగా బస్సులు నిలిపే నిర్ణీత స్థలంలో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు ఉపయోగపడే ప్రయాణ సౌకర్య వసతి గా మార్చాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ని జైపూర్ మండల ప్రజలు కోరుతున్నారు.జైపూర్ మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ చిన్న పల్లెటూరు గ్రామంలో ఉండే అభ్యర్థన బస్టాండ్ మాదిరిగా ఉందని, రోడ్డుపై ప్రయాణికులు ఎర్రని ఎండలో నిలుచొని బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి దశాబ్దాలుగా కొనసాగుతుందని, ఈ దుస్థితి నుండి నిర్ణీత బస్టాండ్ లో బస్సులు వచ్చే సమయం దాకా సేద తీర్చుకున్నాక బస్సులలో ఎక్కి ప్రయాణించే మాదిరిగా నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలని జైపూర్ మండల ప్రజా ప్రతినిధులను, నాయకులను, సంబంధిత అధికారులను జైపూర్ మండల కేంద్రంలోని ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుని ఇంటికి సీఎం రేవంత్ రెడ్డి.

➤ కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఏపీ జితేందర్ రెడ్డి ఇంట్లో చర్చలు.

➤ తగ్గిన హోదా కల్పిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం.



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లాలో బిజెపి తరఫున ఎంపీ టికెట్ బరిలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, బిజెపి మహిళా జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంత కుమార్, ముగ్గురు మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్నీ ఆశించారు. ఎవరు ఊహించని రీతిలో బిజెపి అధిష్టానం మాత్రం జాతీయ మహిళా అధ్యక్షురాలు డీకే అరుణకు మహబూబ్ నగర్ ఎంపీ కేటాయించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీలు బండారి శాంత కుమార్ ను కలవడానికి సిద్ధమైనట్లు విశ్వాసనీయ సమాచారం. అయితే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి బండారి శాంత కుమార్ ముందుకు వస్తారా !? లేక పార్టీ అధిష్టానం మేరకు బిజెపిలోనే కొనసాగుతారా అనే చర్చ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల్లో చర్చనీయమైంది. అయితే మహబూబ్ నగర్ మాజీ ఎంపీ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి ఇంటికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రోజు మధ్యాహ్నం వెళ్లారు. ఏపీ జితేందర్ రెడ్డి తనకు ఈసారి తప్పక టికెట్ వస్తుంది అన్న నమ్మకంతో ఉన్నా చివరికి నిరాశే మిగిలింది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి చర్చలు జరపడం రాజకీయంగా సంచలనం రేపుతుంది. ఏపీ జితేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, వస్తే ఆయనకు తగ్గిన ప్రాధాన్యత ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి,హామీ ఇచ్చినట్లు సమాచారం. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఏపీ జితేందర్ రెడ్డి పార్టీ మారుతారా!? లేక బిజెపిలోనే ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తో సంబంధాలు కొనసాగిస్తారా? లేక సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీతో పార్టీ మారుతారా అన్న అంశం ఈ చర్చల తర్వాత ఓ కొల్లిక్కి రానుంది.

# డ్రగ్స్ మాఫియాను నిర్మూలించాలి



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గండి లక్షపేట తుర్కపల్లి గ్రామాల మధ్య నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మార్చే టీడీ ఎఫ్ యజ్ఞంలో భాగంగా ఈరోజు నిర్వహించిన టోర్నమెంట్ కార్యక్రమంలో భాగంగా పలు క్రీడాకారులు పాల్గొన్నారు రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను పార దోలడం మన కర్తవ్యం భావించాలని ఈ సందర్భంగా క్రీడాకారులకు మరియు ప్రజలందరికీ గుర్తుచేస్తూ టి డి ఎఫ్ కెనడా మెంబర్ అయినా విక్రమ్ మరియు ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా ఆర్గనైజింగ్ బిజెపి నాయకులు చింటూ క్రికెట్ మ్యాచ్లను నిర్వహిస్తున్నారు. అలాగే యువత క్రీడారంగంలో రాణించాలని ఆయురారోగ్యాలతో ఎప్పుడు హుషారుగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిస్తూ క్రికెట్ మ్యాచ్లను నిర్వహిస్తున్నారు

# దశాబ్దాల కళ నెరవేరిన వేళ

▶▶ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆనందదాయకం

▶▶ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**ముత్తారం, నేటిధాత్రి**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కు క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల నాయకులకు ఆర్యవైశ్యలు హర్షం వ్యక్తం చేశారు, సందర్భంగా ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్ కోశాధికారి ఆరగొండ సమ్మయ్య మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఆర్యవైశ్యుల చిరకాల కోరిక అయినా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ముత్తారం వాసవి ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పేద వైశ్యులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి శ్రీనివాస్ ఎల్లంకి సత్యనారాయణ మల్యాల హనుమయ్య మల్యాల వెంకటరాజు%శీ% ఎల్లంకి సుమన్, కట్కూరి రవీందర్ నగునూరి మల్లికార్జున్ ఎల్లంకి రాజు ఎల్లంకి వెంకటరమణ కుక్కడపు సత్యనారాయణ కోటగిరి మారుతి అంజి ప్రసాద్ కజ్జం రమణయ్య పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం.

♦ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

♦ మాజీ సర్పంచ్ కందగట్ల రవి

గురువారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవి మట్లాడుతూ గత ప్రభుత్వాలు




**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం చేనేత సహకార సంఘంలో కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం జరుగుతుందని శాయంపేట తాజా మాజీ సర్పంచ్ కందకట్ల రవి అన్నారు. ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి కులస్థులను చిన్న చూపు చూసారని, కార్పొరేషన్ ఏర్పాటుతో పేద పద్మశాలిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చిందం రవి, మామిడి శంకర్ లింగం, దిడ్డి ప్రభాకర్, బూర లక్ష్మీనారాయణ, మోత్కూరి భాస్కర్, పద్మశాలి కులస్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు అండగా రేవంతన్న దండు పాదయాత్ర



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిదాత్రి:**
రేవంతన్న దండు గా ప్రజా పాలనకు అండగా పాదయాత్ర కార్యక్రమంలో గురువారం రోజు ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యేఎస్ ఏ.సంపత్ కుమార్ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సింగోటం గ్రామం నుండి బయలుదేరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం వరకు పాదయాత్ర చేసి ప్రత్యేక పూజలు నిర్వహించరు. మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం అనంతరం కొల్లాపూర్ లో ఖాదర్ వలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వారి ఆశీర్వాదం పొందడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా బాబా సాహెబ్ అంబెడ్కర్, మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించరు.స్థానిక శాసనసభ్యులు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ సాధిస్తామని అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో యుద్ధప్రాతిపదికన 6 గ్యారెంటీలను అమలు పరుస్తున్నామని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు కచ్చితంగా 3 లక్షల పై చిలుకు మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీ ప్రధాని పదవి అధిరోహించడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుం బిగించి పని చేస్తారని అన్నారు . కొల్లాపూర్ చరిత్రని తిరగరాసి ఇక్కడ గత పాలకుడు అవినీతి మీద అత్యధిక మెజారిటీతో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కచ్చితంగా 10 పై చిలుకు స్థానాలు గెలిచి సోనియా గాంధీ కి, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కానుకగా ఇస్తామని అన్నారు.

# మృతుడి కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సాయం అందజేసిన తుడి లచ్చన్న



**బోయినిపల్లి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మంచాల రమేష్ గురువారం అనారోగ్య సమస్యలతో మరణించరు. వారిది అత్యంత నీరుపేద కుటుంబం కనీసం నివసించడానికి ఇల్లు కూడా లేదు .వారి యొక్క దయనీయ స్థితిని తడగొండ తూడి లచ్చన్న యువసేన సభ్యుల ద్వారా లచ్చన్న కి విషయం తెలిపారు.స్పందించిన లచ్చన్న యువసేన సభ్యులు వచ్చి మృతుని భార్య లత కూతురు సాత్విక లను పరామర్శించి తక్షణ సహాయం 5000 రూ,,అందించడం జరిగింది.మృతుని కుటుంబంతో తూడి లచ్చన్న చరవాణి ద్వారా మాట్లాడారు మీరు అధైర్య పడకండి నేను మీ కుటుంబాన్ని నేరుగా కలిసి ఆదుకుంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం తుడి లచ్చన్న యువసేన సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ నిర్మాణాన్ని భూమి పూజ చేసిన జడ్పీటీసి

**తంగళ్ళపల్లి నేటి ధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లి గ్రామంలో ఓపెన్ జిమ్ము నిర్మాణానికి భూమి పూజ చేసిన జెడ్పిటిసి మంజుల లింగారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని గొర్ల షెడ్డు వద్ద బోల్ పాయింట్ కు భూమి పూజ నిర్వహించామని ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా అనుకుంటూ గ్రామంలోని ప్రజల అందరి సహకారంతో నిధులనుండి బోరు కార్యక్రమానికి భూమి పూజ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి పూజా కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్ మహిళా



అధ్యక్షురాలు హారిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్ పొన్నాల పరిసరాలు ఆరెపల్లి బాలు మిర్యాల శ్రీనివాస్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ విప్లవోద్యమాలకు మార్గదర్శకుడు లెనిన్

▶▶ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం




**నల్లగొండ జిల్లా, నేటి ధాత్రి:** ప్రపంచ విప్లవ ఉద్యమాలకు రష్యా విప్లవ నేత లెనిన్ మార్గదర్శకుడని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం చినపాక లక్ష్మీనారాయణ లు కొనియాడారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో నీ భారత్ గార్డెన్స్ లో సిపిఎం మునుగోడు నియోజకవర్గం స్థాయి స్టడీ సర్కిల్ లెనినిజం పునాదులు అనే అంశంపై సిహెచ్ లక్ష్మీనారాయణ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడి పీడన అసమానతలు లేని శ్రామిక వర్గ రాజ్యాన్ని నిర్మించడంలో లెనిన్ గొప్ప పాత్ర నిర్వహించారని అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సోషలిస్టు రాజ్యాన్ని నిర్మించడం కోసం లెనిన్ నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ బోల్షివీక్ లు అశేష త్యాగాలు చేశారని అన్నారు. మార్క్సిజాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అనువదించడంలో ప్రపంచానికి అనేక అనుభవాలు రష్యా విప్లవం నుండి వచ్చాయని పేర్కొన్నారు. మార్క్సిజాన్ని లెని నిజాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అనువయించి పనిచేస్తున్న ఏకైక కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఅని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసి మతతత్వాన్ని రెచ్చగొట్టి దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టి ప్రజా వ్యతిరేక విధానాల అనుసరిస్తుందని విమర్శించారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి గోరి కట్టకపోతే రాబోయే కాలంలో రాజ్యాంగానికి ప్రజాస్వామ్యనికి పెను ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరువు చాయలు కమ్ముకున్నాయని ఇప్పటికే అనేక ఎకరాలలో పంట నష్టపోయిందని అలాంటి రైతాంగాన్ని సర్వే చేసి పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శిలు ఏర్పుల యాదయ్య ,మిర్యాల భగత్,మొగుదాల వెంకటేశం, సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్,వివిధ మండలాల నాయకులు సాగర్ల మల్లేష్, బాష్పాక మూతిలింగం,, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, కొమ్ము లక్ష్మయ్య, కొట్టం యాదయ్య, చిట్టిమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన వేముల మహేందర్ గౌడ్

**మొగులపల్లి నేటి ధాత్రి:** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖను గురువారం హైద్రాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కొండా దంపతుల వీరాభిమాని..ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్..బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇట్టి విషయమై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.






# పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ రెపరెపలే!



**కాంగ్రెస్, బీజేపి ఆశలు అడియాసలే అంటున్న తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావుతో చెప్పిన విషయాలు.. ఆయన మాటల్లోనే...**



- తెలంగాణ ఉద్యమ ప్రస్థానం నా అనుభవం.
- నిధులు సాధించిన ఘనత నాకే దక్కుతుంది.
- కరీంనగర్ ప్రగతికి పాటుపడింది నేను అని గర్వంగా చెబుతాను.
- కాంగ్రెస్ అంటేనే కష్టాలు. నష్టాలు.
- కరెంటు కోతలు, మంచి నీటి వెతలు.
- కాంగ్రెస్ అంటేనే సాగు విధ్వంసం.
- **బీజేపికి రైతంటేనే కోపం.**
- పదేళ్ళలో ఒక్క ప్రాజెక్టు కట్టలేదంటే రైతులంటే బీజేపికి ఎంత ద్వేషమో చెప్పొచ్చు.
- **రైతు లేనిదే దేశం లేదు.**
- బీజేపి వ్యాపారస్తులను పెంచి, రైతులను చిదిమేస్తోంది.
- దేశంలో మళ్ళీ ప్రాంతీయ పార్టీల వైపే ప్రజలు చూస్తున్నారు.
- జాతీయ పార్టీలను ఈ ఎన్నికలలో సమాధి చేస్తారు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**
కొట్లాట మాకు కొత్తకాదు. తెలంగాణ కోసం తండ్లాట మాకు ఎవరో నేర్పాల్సిన పనిలేదు. తెలంగాణ గోస చూసినోళ్లం. తెలంగాణ గోస తీర్చినోళ్లం. తెలంగాణ కోసం పద్నాలుగేళ్లు కొట్లాడినోళ్లం. తెగించి పోరాటం చేసినోళ్లం. కేంద్రం మెడలు వంచి తెలంగాణ సాధించినోళ్లం. మాకు ఎవరైనా నీతులు చెప్పడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే. ఉమ్మడి రాష్ట్రంలోనే బరి గీసి కొట్లాడిన చరిత్ర మాది. మా నాయకుడు కేసిఆర్‌ది. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో చెప్పేది. తెలంగాణ తెచ్చి, అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, పదేళ్లపాటు తెలంగాణ ప్రగతిని సుస్థిరం చేసి, అభివృద్ధిని పరుగులు పెట్టించి, తెలంగాణను అన్న పూర్ణగా తీర్చిద్దితే, మూడు నెలలకే మళ్లీ పాత రోజులు తెచ్చిన కాంగ్రెస్‌ను నమ్మేదెవరు? వారి మాటలు వినేదెవరు? మొన్నటి శాసన సభ ఎన్నికల్లోనే ప్రజలు కాంగ్రెస్‌ను ఏమరపాటులో నమ్మితే ఏం జరుగుతుందో చూస్తూనే వున్నాం. ఒక్క అవకాశం అంటూ ప్రజలను పదే పదే వేడుకొని గెలిచి, మళ్లీ తెలంగాణ రైతాంగాన్ని నిప్పుల్లోకి తోస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్ వాళ్లకు ఇసుమంతైనా తెలంగాణ మీద ప్రేమ లేదు. ఎంత సేపు అధికారం మీద యావ తప్ప, ప్రజాసంక్షేమం పట్టదు. అసలు కాంగ్రెస్ నాయకులకు, బిజేపి నాయకులకు తెలంగాణ అంటే ఏమిటో తెలియదు. తెలంగాణ ఆకాంక్షలు తెలియదు. ప్రజలు కనికరించి అధికారమిస్తే ఒళ్లు దగ్గర పెట్టుకొని పనిచేయాల్సిందిపోయి, సోయి లేని మాటలు మాట్లాడుతున్నారు. రైతు బంధు అడిగినందుకు ప్రజలనే చెప్పుతీసుకొని కొడతామంటున్నారు. వాళ్ల మాటలు మరీ మితిమీరిపోతున్నాయి. అధికారంలోకి వచ్చిన వాళ్లు సంపద సృష్టించాలి. ప్రజలకు పంచాలి. అభివృద్ధి దారులు వేయాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రిగా కేసిఆర్ వేసిన ప్రగతి దారులుకు కొనసాగింపు వుండాలే కాని కాంగ్రెస్ వాళ్లు మళ్లీ తెలంగానను తిరోగమనం వైపు తీసుకెళ్తున్నారు. అధికారంలోకి వస్తే లంకెబిందెలుంటాయనుకున్నాం..కాని కుండలున్నాయని ఏ పాలకులైన అంటారా? అలాంటి మాటలు ఎవరు మాట్లాడతారో తెలుసా? ఇక తెలంగాణకు బిజేపి కూడా చేసిందేమీ లేదు. తెలంగాణకు ఒక్క జాతీయ ప్రాజెక్టు ఇవ్వలేదు. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. గురుకులం ఇవ్వలేదు. తెలంగాణలో ఏర్పాటు చేయాల్సిన ఐటిఐఆర్ లాంటి ప్రాజెక్టులను గుజరాత్ తరలించుకుపోయారు. కాజీపేజ కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తీసుకెళ్లారు. సైనిక, రక్షణ వ్యవస్ధకు చెందిన ప్రాజెక్టును బుందేళ్‌ఖండ్‌కు తీసుకెళ్లారు. తెలంగాణకు ఇవ్వాల్సిన వాటిని బిజేపి మాయం చేసింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ తెలంగాణను ఆగం చేస్తోంది. దాంతో ప్రజలు అప్పుడే తేరుకున్నారు. మన కేసిఆర్‌ను కాదనుకున్నందుకు ఇబ్బందులు పడుతున్నామని మధనపడుతున్నారు. అందుకే తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి, కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పడానికి సిద్ధమయ్యారు. మళ్లీ తెలంగాణలో గులాబీ రెపరెపలు త్వరలోనే చూడబోతున్నాం. మెజార్టీ పార్లమెంటు సీట్లు మేమే గెలవబోతున్నామంటున్న తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు, కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్ధి బోయిన పల్లి వినోద్ కుమార్ నేటి ధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావుతో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే...

తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ మెజార్టీ స్ధానాలు గెల్చుకుంటుంది. తెలంగాణ ఉద్యమానికి కరీంనగర్ గుండెకాయ. సింహగర్జనతో మొదలు తెలంగాణ సాధన దాకా కరీంనగర్ ప్రస్ధానం గొప్పది. అందులో నా పాత్ర ప్రజలకు తెలుసు. అందుకే మళ్లీ ఇప్పుడు తెలంగాణ ప్రజలు, పట్టణ, పల్లె అన్న తేడా లేకుండా బిఆర్ఎస్‌కే జై కొడుతున్నారు. కేసిఆర్ నాయకత్వం కోసం మళ్లీ పరితపిస్తున్నారు. కేసిఆర్ వుంటే కరవు వుండదు. కష్టాలను దరి చేరనివ్వరు. తెలంగాణలో నీటి గోస లేకుండా చేశారు. తెలంగాణ సస్యశ్యామలం చేశారు. అన్ని రంగాలలో తెలంగాణను పరుగులు పెట్టించారు. కరంటు కష్టాలు తీర్చాడు. సాగును స్ధిరీకరించేలా చేశాడు. ఇరవై నాలుగు గంటల ఉచితకరంటుతో పెద్దఎత్తున సాగు విస్తీర్ణం పెరిగింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టులతోపాటు, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితో తెలంగాణను సాగుకు మణిహారం చేశారు. తెలంగాణ రైతాంగానికి స్వర్ణయుగం చూపించారు. అబద్దాలు ఆడితే తప్ప అధికారంలోకి రాలేమని గ్రహించి కాంగ్రెస్ ప్రజలను మాయ చేశారు. అధికారంలోకి వచ్చి వంచిస్తున్నారు. అలవికాని అబాద్దాలు చెప్పి, మాటలు కోటలు దాటించి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాళ్లు తంగేడు దాటవని అర్ధమైపోయింది. ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టని నమ్మడానికి ఇక ప్రజలు సిద్దంగా లేరు. పదేళ్లలో ఏ ఒక్క రోజు చేను ఎండిపోలేదు. కనీసం మడి తడారలేదు. నీళ్లు అందడం లేదనో..కరంటు రావడం లేదనో..పంటకు గిట్టుబాటు దర రావడం లేదనో, దాన్యం కొనుగోలు జరగడం లేదనో ఒక్క రోజంటే ఒక్క రోజుకూడా రైతు రోడ్డెక్కింది లేదు. కాని కాంగ్రెస్ వచ్చింది. సాగు సొగసు కోల్పోయింది. పొలం నీళ్లకోసం ఏడుస్తోంది. రిజర్వాయర్లలో వున్న నీళ్లను కూడా వినియోగించక, రైతును కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ గోసపెడుతోంది. పొట్టకొచ్చిన పంట నీరు లేక, ఎండిపోతుంటే రైతు గుండె తరుక్కుపోతోంది.

ఇక కరీంనగర్ విషయానికి వస్తే బిజేపి చేసిందేమీలేదు. బండి సంజయ్ తెచ్చిన నిధులేమీ లేదు. కరీంనగర్‌కు ఫలానా ప్రాజెక్టు తెచ్చానని చెప్పగలడా? కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చాడు? ఎన్ని పనులు చేశాడో చెప్పగలడా? కనీసం పార్లమెంటులో కరీంనగర్‌కు వున్న సమస్యలు ఏనాడైనా ప్రస్తావించాడు. ఫలాన పనులకు నిధులు కావాలని కోరాడా? కాని నేను ఐదేళ్ల కాలంలో 106 సార్లు పార్లమెంటులో మాట్లాడాను. పిఆర్ఎస్ ఇండియా అనే సంస్థ చేసిన సర్వేలో మొదటిస్ధానంలో వున్నాను. ప్రజా సమస్యల మీద ప్రైవేటు బిల్లులు పెట్టాను. ప్రశ్నోత్తరాల సమయంలో ఎక్కువ సమస్యలు వెలుగులోకి తెచ్చాను. పార్లమెంటు సమావేశాలకు విధిగా హజరయ్యాను. సమావేశాలున్నంత కాలం డిల్లీలో, తర్వాత కరీంనగర్‌లోనే వుంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించాను. ఇప్పటికీ ఎప్పుడూ అందుబాటులోనే వుంటున్నాను. వుంటాను. తెలంగాణ సమస్యలు పార్లమెంటులో ప్రస్తావించాను. కరీంనగర్ కు అవసరమైన నిధుల గురించి ప్రశ్నించాను. నిధులు కేటాయించాలని కోరాను. సాధించాను. కరీంనగర్‌కు రైలు తెచ్చాను. ఆ ప్రాజెక్టును పట్టుబట్టి సాధించాను. కొత్త పల్లి-మనోహరాబాద్ మార్గాన్ని సుగమం చేశాను. రైతుకూతను వినిపించాను. కరీంనగర్‌కు స్మార్టు సిటీ హెూదా కల్పించాను. కేంద్రం నుంచి నిధులు తెచ్చాను. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం వున్నాయి. నేను సాధించిన ప్రాజెక్టులను అనంతరం కాలంలో ప్రారంభిస్తూ, తన విజయాలుగా చెప్పుకోవడం తప్ప బండి సంజయ్ చేసిందేమీ లేదు. అది కరీంనగర్ ప్రజలకు బాగా తెలుసు. వారాలు లెక్కబెట్టడం, ప్రజలను రెచ్చగొట్టడం, ప్రజల్లో అలజడిని పెంచడం, వారి మధ్య చీలిక తేచ్చి రాజకీయం చేయడం తప్ప బండి సంజయ్ చేసిందేమీ లేదు.

తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది ఒక్క బిఆర్ఎస్సే. జై తెలంగాణ అని కూడా అనడానికి నోరు రాని, బిజేపి, కాంగ్రెస్ వాళ్లకు తెలంగాణలో ఓట్లడిగే నైతికతే లేదు. తెలంగాణ ఇచ్చామని చెప్పుకొని, మొసలి కన్నీరు కార్చే కాంగ్రెస్ నాయకులెవరైనా జై తెలంగాణ అంటారా? అనగా వింటున్నామా? కాంగ్రెస్, బిజేపి వాళ్లలో తెలంగాణ ఆత్మ లేదు. తెలంగాణ ఆత్మగౌరవం నిలపాలన్న సోయి లేదు. తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలన్న కోరికలేదు. తెలంగాణను అన్ని రంగాలలో ముందు వరసులో నిలపాలన్నది లేదు. ఎంత సేపు రాజకీయం..అధికారం.. మాత్రమే వారిలో కనిపిస్తోంది. ఒక్క బిఆర్ఎస్ మాత్రమే తెలంగాణ సంక్షేమాన్ని కోరుకుంటుంది. డిల్లీ పెద్దల వద్ద సాగిలపడి నిలబడేవారు తెలంగాణ కోసం నిధులు సాదిస్తారని అనుకోవడం మన భ్రమ. ఐదేళ్ల కాలంలో బిజేపి ఎంపిలు ఎన్నికల ముందు చెప్పిన మాటలుకూడా పూర్తి చేయలేదు. ఇచ్చిన హమీలను నెరవేర్చాలన్న ఆలోచన కూడా చేయలేదు. బిఆర్ఎస్‌ది కొట్లాడే తత్వం. కేంద్రంలో ఏ ప్రభుత్వం వున్నా, కొట్లాడి నిధులు సాధిస్తాం. తెలంగాణ అభివృద్ధిని కొనసాగిస్తాం.

తెలంగాణ ఉద్యమ ప్రస్తానంలో నా పాత్ర ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్ని తరాలకైనా చరిత్ర నా గురించి చెబుతుంది. కరీంనగర్‌కు నిధులు సాధించిన ఘనత నాకే దక్కుతుంది. కరీంనగర్ ప్రగతికి పాటు పడింది నేనే అని గర్వంగా చెప్పగలను. ఇక కాంగ్రెస్ అంటే ప్రత్యేకంగా చెప్పాలిన పనిలేదు. కాంగ్రెస్ అంటేనే కష్టాలు మోసుకొచ్చేది. ప్రజలకు నష్టాలు తెచ్చిపెట్టేది. ఎక్కడైనా ఒక కొత్త ప్రభుత్వం వస్తే ఏడాదికో, రెండేళ్లలో ప్రజలకు కొన్ని సమస్యలు మొదలౌతాయి. కాని కాంగ్రెస్ వచ్చిన పది రోజుల్లోనే ప్రజలను కష్టాలు పెట్టడం మొదలుపెట్టారు. ఇచ్చిన హమీలను గాలికి వదిలేశారు. రైతు బంధుకూడా ఇవ్వలేకపోతున్నారు. అధికారంలోకి రాగానే రైతు బంధు ఎకరానికి ఏడున్నర వేలు ఇస్తామన్నారు. కనీసం ఐదువేలకే దిక్కులేదు. అడిగితే రైతులనే చెప్పు తీసుకొని కొడతా అంటున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు దిగజారి మాట్లాడుతున్నారు. తెలంగాన అసహ్యించుకునే బాషను ఉపయోగిస్తున్నారు. అనుక్షణం అభద్రతలో పాలనసాగిస్తున్నారు. వారిలో అధికారం ఫోబియా పట్టుకున్నది. దాంతో ప్రజా సమస్యలు గాలికి వదిలేశారు. ప్రమాణ స్వీకారం జరిగిన వెంటనే రెండు లక్షల రైతు రుణ మాఫీ అన్నారు. అసలు ఆ ఊసు కూడా ఎత్తే పరిస్దితిలో లేరు. ఇలా చెప్పుకుంటూ పోతే సమస్యలకు లెక్కేలేదు.

తెలంగాణలో బిజేపిని కూడా నమ్మే పరిస్ధితి లేదు. పదేళ్లలో దేశ ప్రజలను అరి గోస పెట్టారు. దేశంలో ఒక్క సాగు నీటి ప్రాజెక్టు నిర్మాణం చేయలేదు. రైతుకన్నా, ప్రారిశ్రామిక వేత్తలు బిజేపికి ఎక్కువయ్యారు. బిజేపి వ్యాపారులను పెంచి, రైతులను ఆగం చేస్తున్నారు. డిల్లీ వీధుల్లో రైతుల పట్ల ఎంత అమానుషంగా, కర్కషంగా బిజేపి వ్యవహరిస్తుందో చూస్తూనే వున్నాం. బిజేపి ఈసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చే పరిస్ధితి లేదు. కాంగ్రెస్‌కు చిత్త శుద్ధి లేదు. సుస్ధిర ప్రభుత్వాలుంటే ప్రజలపై ఎంత నిర్ధాక్ష పాలన సాగిస్తారో అన్నది బిజేపి నిరూపించింది. ప్రజా వాణికి భిన్నంగా ఎలా ప్రవర్తిస్తుందో చూపిస్తోంది. అందువల్ల దేశ రాజకీయాల్లో రానున్న రోజుల్లో, పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత ప్రాంతీయపార్టీలే కీలక భూమిక పోషించనున్నాయి. తెలంగాణ ప్రయోనాలు మెరుగపడాలన్నా, తెలంగాణకు అత్యధిక నిధులు రావాలన్నా, బిఆర్ఎస్ మెజార్టీ స్ధానాలలో గెలవడం అవసరం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# యుద్ధ ట్యాంక్ నడిపిన ఉత్తరకొరియా నేత కిమ్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ఉతత్త కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్‌యుద్ధ ట్యాంక్‌ను నడిపారు. శిక్షణ విన్యాసాల్లో ఈ ఘటన చోటుచేసుకున్నది. తాను నడిపిన ట్యాంక్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనదని అన్నారు. కిమ్‌తో పాటు రక్షణ మంత్రి కాంగ్ సున్ నామ్, ఇతర అధికారులు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అద్భుతమై రీతిలో విన్యాసాలు జరిగినట్లు పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ట్యాంక్‌లు టార్గెట్లను పేల్చివేశాయి. యుద్ధ ట్యాంక్ పనితీరు సంతృప్తికరంగా ఉన్నట్లు కిమ్ తెలిపారు. ఓ ట్యాంక్ నుంచి తలను బయటకుపెట్టిన కిమ్ ఫోటోను రిలీజ్ చేశారు. డ్రిల్స్‌లో భాగంగా లైవ్ ఫైరింగ్, బాంబింగ్, ఎయిర్ అజాల్ట్, మిస్సైల్ ఇంటర్‌సెప్షన్ లాంటి విన్యాసాలు చేపట్టారు. అమెరికా, దక్షిణ కొరియా దళాలు నిర్వహిస్తున్న సైనిక విన్యాసాలను ఉత్తర కొరియా వ్యతిరేకిస్తోంది.



# బ్రిటన్ వీసా నిబంధనలు కఠినతరం

▶▶ విదేశీ వర్కర్లు కుటుంబసభ్యులను తీసుకురాకుండా ఆంక్షలు

**లండన్, నేటిధాత్రి:**
విదేశీ వర్కర్ల వీసా నిబంధనలను బ్రిటన్ ప్రభుత్వం కఠినతరం చేసింది. వలసలకు అడ్డుకట్ట వేయడం కోసం విదేశీ వర్కర్లు తమ కుటుంబ సభ్యులను తీసుకురాకుండా ఆంక్షలు విధించింది. వచ్చే వారం నుంచి ఈ నిబంధనలు అమలు కానున్నాయి. లక్ష మంది వర్కర్లకు తోడుగా 1.20 లక్షల మంది కుటుంబసభ్యులు రావడంతో ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చినట్లు యూకే హెూమ్ ఆఫీస్ తెలిపింది. ఈ నిబంధనలతో వలసలను సంతులిత స్థాయికి తీసుకురావాలని సునాక్ సర్కారు భావిస్తున్నది. కొత్త నిబంధనల ప్రకారం వీసా దరఖాస్తుదారుల, వలసదారుల కేర్ ప్రొవైడర్లు కేర్ క్వాలిటీ




కమిషన్ వద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలి. యూకేలో డిగ్రీ చదివే అంతర్జాతీయ విద్యార్థులు ఇకపై తమ పిల్లలు, తల్లిదండ్రులు లేదా తమపై ఆధారపడిన ఇతర వ్యక్తులను తీసుకురావడానికి వీలుండదు. డిగ్రీ అయ్యాక ఆరు నెలల్లోగా ఉద్యోగం తెచ్చుకోవాలి. లేదంటే దేశం విడిచి వెళ్లిపోవాలి.

# లాంచ్ చేసిన క్షణాల్లోనే పేలిపోయిన జపాన్ తొలి ప్రైవేట్ రాకెట్

**డేస్క్, నేటిధాత్రి:**
వాణిజ్య పరంగా అంతరిక్షంలో ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్న జపాన్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఉదయం నింగిలోకి బయల్దేరిన తొలి ప్రైవేట్ రాకెట్ కైరోజ్%ూ% లాంచ్ అయిన సెకన్ల వ్యవధిలోనే పేలిపోయింది. టోక్యోకు చెందిన స్పేస్ వన్ సంస్థ నిర్మించిన కైరోస్ రాకెట్ (%ఖుఱతీశీం చిన్న ప్రభుత్వ ప్రయోగ ఉపగ్రహాన్ని తీసుకొని నింగిలోకి ఎగిరింది. అయితే, గాల్లోకి ఎగిరిన క్షణాల్లోనే 60 అడుగుల పొడవైన ఆ రాకెట్ ఒక్కసారిగా పేలిపోయింది భారీగా పొగ, మంటలు వ్యాపించాయి. ఈ ఘటన పశ్చిమ జపాన్‌లోని వకయమ ప్రిఫిక్షర్‌లోని లాంచ్ ప్యాడ్‌లో చోటు



చేసుకుంది. ఈ పేలుడుతో లాంచ్ ప్యాడ్ ప్రాంతమంతా నల్లటి పొగ కమ్మేసింది. ఈ ప్రయోగం విజయవంతమై ఉంటే ఆ దేశంలో శాటిలైట్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన తొలి ప్రైవేట్ సంస్థగా స్పేస్ వన్ అవతరించేది. గాల్లో రాకెట్ పేలిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# రష్యా న్యూక్లియర్ పవర్ ప్లాంట్ వద్ద ఉక్రెయిన్ బాంబు దాడి

**మాస్కో, నేటిధాత్రి:**
రష్యాలోని జపరోజియా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌వద్ద ఉక్రెయిన్ బాంబు దాడి చేసింది. అణు ప్లాంట్ వద్ద ఉన్న డీజిల్ ట్యాంకుల సమీపంలో ఉక్రెయిన్ బాంబులు జారవిడిచినట్లు తెలుస్తోంది. బాంబు దాడితో భారీగా అగాధం ఏర్పడినట్లు ఆ ప్లాంట్ డైరెక్టర్ యూరీ చెర్నుక్ తెలిపారు. ఉక్రెయిన్ డ్రోన్ జార విడిచిన పేలుడు పదార్థం వల్ల ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. పేలుడు పదార్థాలను ఓ ర్యాపర్‌లో పెట్టి వదిలారు. ప్లాంట్ ఫెన్సింగ్‌కు కేవలం 5 మీట్లర దూరంలో ఈ ఘటన జరిగింది. డీజిల్ ట్యాంక్‌లు ఉన్న వీడియోను కూడా రిలీజ్ చేశారు. ప్లాంట్ కోసం బ్యాకప్ డీజిల్ జనరేటర్లను వినియోగిస్తుంటారు. పవర్ గ్రిడ్ నుంచి విద్యుత్తు నిలిచిపోయిన సమయంలో జనరేటర్లను ఆన్ చేస్తుంటారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత జపరోజియా ప్లాంట్ వద్ద బ్లాకౌట్లు తరుచు జరుగుతున్నాయి.



# 2029నాటికి మానవ మేధస్సును మించనున్న ఏఐ

**న్యూయార్క్, నేటిధాత్రి:**
ఇప్పటికే సంచలనాలు సృష్టిస్తూ ఉద్యోగాలకు పెనుముప్పుగా మారిన కృత్రిమ మేధ రానున్న రోజుల్లో మరింత పదునెక్కుతుందట. 2029 నాటికి మానవ మేధస్సును ఏఐ మించిపోనుందని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అంచనా వేశారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో రే కర్జ్‌వీల్ అనే ప్రఖ్యాత ఫ్యూచరిస్ట్ కూడా ఇదే అంచనా వేశారు. మానవుల మేధస్సును ఏఐ దాటాలంటే ఇంకో వందేండ్లు పడుతుందని కొందరు ఊహిస్తున్నారని, కానీ, ఇందుకు ఎక్కువ సమయం పట్టబోదని, మరో ఐదేండ్లలో ఇది



సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాగా, 1999లో కర్జ్‌వీల్.. భవిష్యత్తులో ఏఐ ప్రభావం పెరిగిపోతుందని అంచనా వేయగా ఇప్పుడు అది నిజమయ్యింది.

# నివాస భవనంలో చెలరేగిన మంటలు నలుగురు మృతి

**డేస్క్, నేటిధాత్రి:**
దేశ రాజధాని ఢిల్లీలో గురువారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని శాస్త్రినగర్‌లో నాలుగంతస్తుల నివాసం భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నలుగురు మరణించారు. మంటల్లో చిక్కుకున్న నలుగురు మహిళలు, ఇద్దరు పిల్లలు సహా తొమ్మిది మందిని సహాయ సిబ్బంది రక్షించారు. మృతులను మనోజ్ (30). సుమన్ (28)గా గుర్తించగా మరో ఇద్దరు చిన్నారులు దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. గురువారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో భవనంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఘటన సమాచారంతో 9



అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో నాలుగు మృతదేహాలు కనిపించాయని అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి కారణాలేంటనే వివరాలు ఇంకా వెల్లడికాలేదు.

# ఆ ప్రొడ్యూసర్ ఎవరో చెప్పిన షారన్ స్టోన్



**లాస్ ఏంజిల్స్, నేటిధాత్రి:**
హాలీవుడ్ తార షారన్ స్టోన్ ఒకప్పుడు ఫేమస్. ఆమె నటించిన బేసిక్ ఇన్‌స్టింక్ ఓ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆ మూవీలో ఉన్న శృంగార సన్నివేశాలు అప్పట్లో పెద్ద ట్రెండ్ సెట్ చేశాయి. అయితే ఓ ప్రొడ్యూసర్ తనను వేధించిన విషయాన్ని ఆమె గతంలో ఓ సారి గుర్తి చేసింది. ఇప్పుడు ఆ ప్రొడ్యూసర్ ఎవరన్న విషయాన్ని ఆమె చెప్పేసింది. ఓ చిత్రంలో తనతో పాటు నటిస్తున్న బిల్లీ బాల్డ్‌విన్‌తో శృంగారంలో పాల్గొనాలని ప్రొడ్యూసర్ రాబర్ట్ ఈవెన్స్ తనను బలవంత పెట్టినట్లు షారన్ గుర్తు చేశారు. స్పొటిఫ్స్ లూయిస్ థిరాక్స్ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. గాడ్‌ఫాదర్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ ఓసారి తనను ఆఫీసుకు రమ్మనాన్నడని, షూటింగ్ మధ్యలో ఆ ప్రొడ్యూసర్ మాట్లాడుతూ.. బిల్లీ బాల్డ్‌విన్‌తో చనువుగా ఉంటే, సినీ సన్నివేశాలు మరింత రసవత్తరంగా వస్తాయని చెప్పినట్లు షారన్ పేర్కొన్నది. 1993లో రిలీజైన థ్రిల్లర్ సినిమా షూట్ సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. నటుడు బిల్లీ బాల్డ్‌వన్‌తో శృంగారంలో పాల్గొనాలని, ఎందుకంటే అప్పుడు హీరోతో నటిస్తున్న సమయంలో సీన్‌ను పండించవచ్చు అన్న అభిప్రాయాన్ని ఆ ప్రొడ్యూసర్ వ్యక్తం చేసినట్లు షారన్ తెలిపింది. ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ బాగుండాలంటే, బిల్లీతో శృంగారం చేయాలని ఆ ప్రొడ్యూసర్ ప్రలోబ పెట్టినట్లు ఆమె చెప్పింది. నటి షారన్ స్టోన్ చేసిన ఆరోపణలకు నటుడు బిల్లీ బాల్డ్‌విన్ కౌంటర్ ఇచ్చారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో భారీ పోస్టు చేశారు. షారన్ స్టోన్‌పై తానో పుస్తకాన్ని రాయనున్నట్లు చెప్పాడు. అందులో ఆమె చేసిన పనులన్నీ చెప్పనున్నట్లు ఆ నటుడు పేర్కొన్నాడు. షారన్‌కు తన మీద ఇంకా క్రష్ ఉన్నట్లు అతను తెలిపాడు. షారన్‌తో సన్నితంగా ఉన్న ఓ ఫిల్మ్ ఫోటోను అతను షేర్ చేశాడు.

# బైడెన్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో మళ్లీ పాత ప్రత్యర్థులే

**వాషింగ్టన్, నేటిధాత్రి:**
అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో మళ్లీ పాత ప్రత్యర్థులే తలపడనున్నారు. డెమొక్రటిక్ పార్టీ నుంచి ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్, రిపబ్లికన్ పార్టీ తరపున డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థిత్వాలు ఖరారయ్యాయి. జార్జియా, హవాయి, మిస్సిస్సిప్పి, వాషింగ్టన్‌లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థిత్వానికి అవసరమైన మద్దతును బైడెన్ కూడగట్టుకున్నారు. ఇక, ట్రంప్ కూడా రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి కావాల్సిన ప్రతినిధుల మద్దతును ఇప్పటికే దక్కించుకున్నారు. దీంతో బైడెన్(81)ను



ఆగస్టులో షికాగోలో జరగనున్న డెమొక్రటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమే. ఇక, రిపబ్లిక్ అభ్యర్థిగా జూలైలో ట్రంప్(77)ను అధికారికంగా ప్రకటించనున్నారు.

# 23 రకాల శునక జాతులపై బ్యాన్ ఆ 23 రకాల శునకాలు ఇవే

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ప్రమాదకర జాతికి చెందిన శునకాల జాబితాను ఇవాళ కేంద్రం రిలీజ్ చేసింది. ఆ లిస్టులో 23 రకాల కుక్కలు ఉన్నాయి. దాంట్లో ఫిట్‌బుల్ టెర్రియర్, అమెరికన్ బుల్‌డాగ్, రాట్‌వీలర్, మాస్‌టిఫ్స్ జాతి కుక్కలు ఉన్నాయి. పెంపుడు కుక్కలుగా ఉన్న ఆ 23 రకాల జాతి(%ఖీవతీశీఎఱశీబం ఱశీస్త్రం%) శునకాలను దూరంగా ఉంచాలని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం తన ఉత్తర్వుల్లో సూచించింది. ఈ 23 రకాల జాతుల కుక్కలను ఇక ముందు బ్రీడింగ్ చేయకుండా స్టెరిలైజ్ చేయాలని కేంద్రం తన ఆదేశాల్లో పేర్కొన్నది. కొన్ని రకాల జాతి కుక్కలను బ్రీడింగ్‌కు దూరంగా ఉంచాలని కోరుతూ పౌర సంఘాలు, జంతు సంక్షేమ సంస్థల నుంచి తమకు ప్రతిపాదనలు వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ తెలిపింది. 23



రకాల శునకాలను ఫెరోసియస్ బ్రీడ్ డాగ్స్‌గా పరిగణించారు. వీటి వల్ల మనుషులకు ప్రమాదం ఉన్నట్లు తెలిపారు. ఫిట్‌బుల్ టెర్రియర్, అమెరికన్ బుల్‌డాగ్, రాట్‌వీలర్, మాస్‌టిఫ్స్, సౌత్ రష్యన్ షెపర్డ్ డాగ్, టోర్న్‌జాక్, సర్‌ప్లానినాక్, జపనీస్ టోసా, అకిత, మాస్‌టిఫ్స్, టెర్రైర్స్, రొడేషియా రిడ్జ్‌బ్యాక్, వోల్ఫ్ డాగ్స్, కెనారియో, అక్బాస్ డాగ్, మాస్కో గార్డ్ డాగ్, కేన్ కోర్సో, బందోగ్ జాతి కుక్కలు ఆ లిస్టులో ఉన్నాయి.

# ప్రయోగించిన క్షణాల్లోనే పేలిపోయిన జపాన్ తొలి ప్రైవేట్ రాకెట్

**టోక్యో, నేటిధాత్రి:**
జపాన్‌లో తొలిసారిగా ఒక ప్రైవేట్ కంపెనీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉపగ్రహ ప్రయోగం విఫలమైంది. ప్రయోగించిన కొద్ది క్షణాల్లోనే గాలిలో పేలిపోయింది. పెద్దయెత్తున నిప్పులు వెదజల్లుతూ శకలాలు చెల్లా చెదురుగా పడ్డాయి. సెంట్రల్ జపాన్ వయకమ ప్రిఫిక్చర్‌లోని లాంచ్‌ప్యాడ్ నుంచి బుధవారం ప్రయోగించిన కైరోస్ రాకెట్ కొద్ది సెకండ్లలోనే పేలిపోవడంతో మండుతున్న శకలాలు చుట్టూ ఉన్న కొండలపై పడగా, వాటిని ఆర్పడానికి వాటర్ స్ప్రింక్లర్‌లను ఉపయోగించారు. రాకెట్



లాంచింగ్ సెంటర్‌లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని, మంటలను అదుపులోకి తెచ్చామని కుషిమోటో నగర అధికారులు తెలిపారు.

# పోలియో పాల్ ఇక లేరు..

# 72 ఏండ్లపాటు ఇనుప యంత్రంలోనే



**న్యూయార్క్, నేటిధాత్రి:**
ఆరేండ్ల వయసులోనే పోలియో బారిన పడి 72 ఏండ్లు ఒక ఇనుప యంత్రంలో జీవించిన పాల్ అలెగ్జాండర్(78) కన్నుమూశారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన అలెగ్జాండర్‌కు 1952లో పోలియో కారణంగా పక్షవాతం వచ్చింది. మెడ నుంచి కింద భాగం పని చేయకుండా పోయింది. ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారింది. ఆయన సహజంగా ఊపిరి తీసుకోలేడని వైద్యులు గుర్తించి.. కృత్రిమంగా ఊపిరి అందేలా ఒక భారీ యంత్రంలో ఆయనను పెట్టారు. ఒక పెద్ద పెట్టెలా కనిపించే ఈ యంత్రం బరువు దాదాపు 270 కిలోలు ఉంటుంది. ఈ యంత్రంలోనే ఆయన కాలేజీకి వెళ్లి చదువుకొని న్యాయవాది అయ్యారు. పలు పుస్తకాలు రాశారు. పోలియో పాల్‌గా ఆయన కథ ప్రఖ్యాతి గాంచింది.

# అణ్వాయుధ ప్రయోగానికి వెనుకాడం

●ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధం: వ్లాదిమిర్ పుతిన్

**మాస్కో, నేటిధాత్రి:**
తమ రాజ్యాధికారం, సార్వభౌమత్వం, స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లితే అణ్వాయుధాలు వాడేందుకు వెనుకాడబోమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరించారు. అణు వివాదాన్ని సృష్టించే చర్యలకు అమెరికా దూరంగా ఉంటుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. రష్యాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న వేళ పశ్చిమ దేశాలకు పుతిన్ తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. టెలివిజన్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. జోబైడెన్‌ను అనుభవజ్ఞుడైన రాజకీయవేత్తగా అభివర్ణించారు. ప్రపంచం అణుయుద్ధంవైపు వెళ్తుందని తాను అనుకోవడం లేదన్నారు. ఉక్రెయిన్‌తో చర్చలకు



తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు.

# బ్రిటన్ వీసా నిబంధనలు కఠినతరం

●విదేశీ వర్కర్లు కుటుంబసభ్యులను తీసుకురాకుండా ఆంక్షలు

**లండన్, నేటిధాత్రి:**
విదేశీ వర్కర్ల వీసా నిబంధనలను బ్రిటన్ ప్రభుత్వం కఠినతరం చేసింది. వలసలకు అడ్డుకట్ట వేయడం కోసం విదేశీ వర్కర్లు తమ కుటుంబ సభ్యులను తీసుకురాకుండా ఆంక్షలు విధించింది. వచ్చే వారం నుంచి ఈ నిబంధనలు అమలు కానున్నాయి. లక్ష మంది వర్కర్లకు తోడుగా 1.20 లక్షల మంది కుటుంబసభ్యులు రావడంతో ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చినట్లు యూకే హెూమ్ ఆఫీస్ తెలిపింది. ఈ నిబంధనలతో వలసలను సంతులిత స్థాయికి తీసుకురావాలని సునాక్ సర్కారు భావిస్తున్నది. కొత్త నిబంధనల ప్రకారం వీసా దరఖాస్తుదారుల, వలసదారుల కేర్ ప్రొవైడర్లు కేర్ క్వాలిటీ కమిషన్ వద్ద తమ వివరాలు నమోదు




చేసుకోవాలి. యూకేలో డిగ్రీ చదివే అంతర్జాతీయ విద్యార్థులు ఇకపై తమ పిల్లలు, తల్లిదండ్రులు లేదా తమపై ఆధారపడిన ఇతర వ్యక్తులను తీసుకురావడానికి వీలుండదు. డిగ్రీ అయ్యాక ఆరు నెలల్లోగా ఉద్యోగం తెచ్చుకోవాలి. లేదంటే దేశం విడిచి వెళ్లిపోవాలి.

# ఏది మంచి? ఏది చెడు?

పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.



**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం- నోటి దుర్వాసన

మలబద్ధకం

వాంతులు

తలనొప్పిజి

పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉ పయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ

గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ

తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది

శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం

గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ

క్యాలరీలు కొవ్వుగా మారతాయి

అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉ ండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

# నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్థం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

# ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెడ్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

# ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

# చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం



చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్థాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!



మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది. విటమిన్- బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

# ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్ధకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్చూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉ ంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉ ంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నిషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.




# 'Car' will Win Majority Seats in Parliament Elections

- I brought the funds from Centre.
- I can say in proud, cause of Karimnagar development is me.
- Congress means losses and struggles.
- Power cuts and water problems
- Congress means destruction of cultivation
- BJP angry against farmers.
- Since last ten year not even a single project constructed by BJP
- BJP is encouraging business men and kept farmers in trouble
- People are looking towards regional parties
- No National party will win the elections.

**Hyderabad, Netidhathri :**

Fighting is not new for us. There is no need of anybody to make us known what fighting is? We fought for separate Telangana State for fourteen years. Finally our agitation compelled the Central Government to take decision in favour of formation of Telagnana State. Telling ethics to us is nothing but devils reciting Vedas. During United Andhra Pradesh our leader KCR fought relentlessly for the sake of Telangana. Finally he succeeded in achieving separate state and ruled for ten years transforming entire state into 'Bangaru Telangana'. He developed the state in all fields and successfully made it as stable state. But within three months after coming to power Congress brought olden days to Telangana. Who can believe such Congress party and the words of those leaders? In the previous Assembly election people voted congress to power in oversight and now they are experiencing what have been happening in the state. Congress leaders requested the people to give them one opportunity. Now they are pulling the farmers into flames of troubles. Congress leaders won't have any affection towards farmers. Instead they always busy in fight for power and totally indulge in power politics. Either Congress or BJP leaders won't have any idea about the aspirations Telangana people. Congress got the power with the grace of people. Now they must be in utmost care while speaking and doing things. Unfortunately when asked about 'Raitubandhu' they are replying in arrogant manner. Those who are in power must be able to create wealth and distribute it to people. Their development works must be like extension to the progress made during KCR rule. Unfortunately they are pulling back again Telangana into dark era. "If come to power we expect pair of pots buried with treasurer but not earthen pots" their words are like this. Can anybody speak like this? Even BJP also nothing has done for Telangana. Not a single project sanctioned for the state. No medical college or residential college has given. ITIR like projects really meant for Telangana. But BJP government shifted it to Gujarat. Even Kazipet coach factory also took away for Gujarat. The project related to defence shifted to Bundelkhand. Like that the projects allocated to Telangana have been disappeared. Now Congress which is power trying its best to spoil Telangana. The attitude of Congress made the people to realise their mistake committed in previous elections. Now they are ready to vote against Congress and BJP. So we will see 'rose flags' again in Telangana. Karimnagar BRS candidate Vinod Kumar expressing his confidence that his party will win majority seats in coming Parliament elections. What he said, in his words is given below...

In coming elections BRS will definitely win majority seats. Karmnagar is heart for Telangana movement. Starting from 'Simhagarjana' till the achievement of separate state the journey of Karimnagar is relay memorable. Karimangar people have well known my role in Telangana movement. Now everybody in Telangana wants regain of power by KCR. If he is in power, there will no problems like electricity, water and cultivation etc., He made Telangana like green carpet. No draught conditions prevailed during his regime. He stabilised the cultivation. With 24x7 power supply facilitated the raise the area under cultivation. Along with Mission Kaktiya and Kaleswaram projects all pending projects in Telangana completed. Really speaking farmers experienced golden era. Congress leaders felt that without telling false words it is highly impossible to achieve power. So they began to give assurances which are not possible to implement. After advent of Congress, now people realised that the words of those leaders nothing but boasting. In this back ground people are not willing to believe the words of Congress leaders. In last ten years, farmers never came on to the streets. Seeds, fertilizers, water, power supply, all such facilities had been provided to farmers. So they felt very happy. There was no reason for them to go for agitation. After Congress coming to power cultivation lost its grandeur nature. Farm lands crave for water. Without using the reservoir water present Congress Government creating tumult among the farmers. Now the crops are at the stage of formation of seeds. They badly need of water which is not available. Farmers are in deep sorry looking at their crops.

When come to Karimanagar, BJP has done nothing to the district. Nothing can be said by Bandi Sanjay about his achieve for Karimnagar. At least he failed to raise the issues related to this constituency. He failed to bring funds for this district. In these circumstances what he can say to the people on his failures. In my five years tenure I spoke 106 times in the Parliament. As per the survey of PRS organisation, I am in first position in raising various topics in the Parliament. I introduced private bills on public issues. During question hours I raised number of issues. I attended the Parliament meetings in regular manner. During parliament meeting I used to stay in Delhi and in other times I remain in Karimnagar and solved number of problems. I brought train to Karimnagar. I cleared the way for Kottapalli-Manoharabad railway line. I brought these projects with my sincere efforts. I succeeded in transforming Karimnagar as Smart City. I brought required funds. If I continue to say like this there are so many achievements are there which I have made. Expect running the dividing politics and inciting people Bandi Sanjay has achieved nothing.

BRS only can protect the benefits of Telangana. Those Congress leaders who continue to say that, their party gave Telagnagna. Then any such leader can raise 'Jai Telangana' slogan? Both Congress and BJP won't have the intension to protect the integrity of Telangana. They also won't have any desire to keep Telangana in forefront. They want power that is all. BRS only the party really wants the welfare of Telangana. BJP MPs in previous five year tenure have not fulfilled their assurances given in previous Parliament elections. But BRS is not like that. We will fight and bring the required funds for the development of the state. I brought funds for the development of Karimnagar. People of this region know well on my role in Telangana movement. Congress means trouble maker. At any state if any new government comes into power, after two or three years real troubles will begin. But in our state within ten days after coming to the power, troubles began to start. Congress is not bothering about her assurances. They assured to give Rs.7500 per acre as Raytubandhu. But now they are not able to give Rs.5000. Now they are fully drowned in power phobia. They are not in a position to open their mouths on waiver of loans belong to twolakh farmers.

BJP is now going in favour of industrialists and not bothering about farmers. This party constantly has been encouraging business persons and left farmers to their plights. This time BJP won't come into power in Centre. After Parliament elections Regional parties will definitely have a key role in Centre politics. For the benefit of Telangana, BRS shall will in majority seats in the states. This only get benefits to Telangana.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999